23-05-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 235 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# కరోనా కేసులు
## అలెర్ట్ చేస్తున్న ప్రభుత్వాలు

జయభేరి, విజయవాడ, హైదరాబాద్, మే 22:

కరోనా మహమ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాల్లో పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. మన దేశంలోనూ కేసుల సంఖ్య మళ్ళీ స్వల్పంగా పెరుగుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు నమోదయ్యాయని చెప్పారు. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న కేసులకు JN.1 వేరియంట్, దాని సంబంధిత ఉపరకాలు కారణమని భావిస్తున్నారు. ఇది ఒమిక్రాన్ BA.2.86 కుటుంబానికి చెందినదని అంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రేవంత్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గాంధీ ఆస్పత్రిలో

...మిగతాది 2 లో

# 26వేల కోట్ల పనులకు మోడీ శ్రీకారం



- నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది.. ప్రధాని మోదీ
- 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల పనిపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని
- సిందూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని..
- రాజస్థాన్‌లోని బికనీర్ లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

జయభేరి, జైపూర్, మే 22 :

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు. "ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో శత్రువులకు చూపించాం" అని ప్రధాని మోదీ చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ ప్రతీకార చర్యలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

# నాంపల్లి కోర్టుకు రేవంత్ హాజరు



జయభేరి, హైదరాబాద్, మే 22:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంపల్లి కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల విచారణ నిమిత్తం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు ఇవాళ హాజరయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరు కావడం ఇది రెండోసారి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించి హైదరాబాద్ బేగంబజార్, నల్గొండ టూ టౌన్, మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదయ్యాయి.ఈ కేసుల్లో వ్యక్తిగతంగా న్యాయమూర్తి ముందు హాజరైన రేవంత్ రెడ్డి తన వాదనను వినిపించారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని, పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని కోర్టుకు తెలిపారు. తాను ఎక్కడా ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకుంది. ఈ కేసుల్లో జూన్ 12న నాంపల్లి స్పెషల్ కోర్టు తీర్పు ప్రకటించనుంది.ముఖ్యమంత్రి కోర్టుకు హాజరుకావడంతో పోలీసులు భారీ

...మిగతాది 2 లో



# దేశవ్యాప్తంగా 103 రైల్వేస్టేషన్లు పున: ప్రారంభం

జయభేరి, హైదరబాద్, మే 22

అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక హంగులతో దేశవ్యాప్తంగా తీర్చిదిద్దిన 103 అమృత్ స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 103 రైల్వేస్టేషన్లలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉన్నాయి. అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా బేగంపేట స్టేషన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. అమృత్ భారత్ పథకం కింద రూ 26.55 కోట్ల వ్యయంతో బేగంపేట స్టేషన్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. రూ.25.41 కోట్లతో ఓరుగల్లు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కేంద్రప్రభుత్వం చేపట్టిందని కిషన్ రెడ్డి అన్నారు. అటు రూ. 25.85 కోట్లతో కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి చేసింది కేంద్రప్రభుత్వం. ఇక తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను రూ. 15 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దింది కేంద్రం.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులే నిర్వహించడం గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ నారీ శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లను కేంద్రం

...మిగతాది 2 లో

# ఈడీ అన్ని హద్దులూ దాటుతోంది



జయభేరి, న్యూ డిల్లీ, మే 22 :

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని హద్దులూ దాటుతోందని వ్యాఖ్యానించింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ఆక్షేపించింది. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది.తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టాస్మాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల సోదాలు జరిపారు. ఆ సంస్థ ప్రధాన కార్యాలయం, టాస్మాక్ అధికారుల ఇళ్లల్లో ఈ ఏడాది మార్చి, మే నెలల్లో తనిఖీలు చేపట్టింది. దీంతో ఈ సోదాలపై తమిళనాడు సర్కార్ హైకోర్టుకు వెళ్లింది. అక్కడ ఈడీ చర్యలను మద్రాస్ హైకోర్టు సమర్థించింది. విచారణ పేరిట టస్మాక్ అధికారులను ఈడీ వేధిస్తోందంటూ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేస్తూ.. ఈడీ దర్యాప్తుకు అనుమతించింది. దీనిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.దీనిపై తాజాగా విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. ఈడీ 'అన్ని హద్దులూ మీరుతోంది' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ధర్మాసనం.. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే ఆపేయాలని ఆదేశించింది. సుప్రీం తీర్పును డీఎంకే ప్రభుత్వం స్వాగతించింది.



# మల్హోత్ర కథ చాలా ఉంది

జయభేరి, న్యూఢిల్లీ, మే 22 :

హర్యానా పోలీసులు బుధవారం ఒక ప్రకటన చేశారు, యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా 2023 నుంచి ఒక పాకిస్థానీ అధికారితో సంబంధం కలిగి ఉందని. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి తెలిపిన విషయం ఏమిటంటే, గూఢచర్య అనుమానంపై అరెస్టు అయిన జ్యోతి నవంబర్ 2023 నుంచి పాకిస్థాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగి అహ్సన్‌ఉర్‌రహీం అలియాస్ దానిష్‌తో సంబంధం కలిగి ఉంది. దానిష్ గూఢచర్యంలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నందున మే 13న భారతదేశం అతన్ని బహిష్కరించింది. సూత్రధారుడు తెలిపిన

...మిగతాది 2 లో

# డిమాండ్.. సప్లై మధ్య తేడా పెరగకుండా చూడండి



జయభేరి, విజయవాడ, మే 22 :

పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్, సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీ క్ష జరిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పంటల ప్రణాళిక అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ ప్రరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలని సీఎం చంద్రబాబు

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## 26వేల కోట్ల పనులకు మోడీ శ్రీకారం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాజస్థాన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా, ప్రధాని బికనీర్ జిల్లాలోని దేశ్నోక్‌లోని కర్ణి మాత ఆలయాన్ని సందర్శించారు. బికనీర్‌లోని భారత వైమానిక దళానికి చెందిన నల్ వైమానిక స్థావరాన్ని ప్రధానమంత్రి సందర్శించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆయన ఆ రాష్ట్రానికి రావడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా రూ. 26,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను కూడా ఆయన బహుమతిగా ఇచ్చారు.బికనీర్‌లోని దేశ్‌నోక్‌లో రూ.26,000 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం ద్వారా ప్రధానమంత్రి మోదీ జాతికి అంకితం చేశారు. రైల్వేలు, రోడ్డు మార్గాలు, విద్యుత్, నీరు, పునరుత్పాదక ఇంధన రంగాల ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం బికనీర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు ప్రధాని మోదీ.కర్ణి మాత ఆలయాన్ని సందర్శించిన తర్వాత, ప్రధాని మోదీ దేశ్‌నోక్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. బికనీర్‌ముంబై ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా 103 అమృత్ స్టేషన్లను ప్రారంభించారు.వాటిలో అమృత్ భారత్ యోజన కింద కొత్తగా అభివృద్ధి చేసిన దేశ్నోక్ రైల్వే స్టేషన్ కూడా ఉంది. అనంతరం బికనీర్ సమీపంలోని పలానా గ్రామంలో జరిగే పెద్ద బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగిస్తారు.తన ప్రసంగంలో, ప్రధానమంత్రి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు బలమైన సందేశం ఇవ్వగలరని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దానిని హెచ్చరించగలరని భావిస్తున్నారు. అయితే, దీనికి ముందే, ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా, ప్రధానమంత్రి ప్రసంగంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు బలమైన సందేశం ఇచ్చారు.

## నాంపల్లి కోర్టుకు రేవంత్ హాజరు

బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు హాల్ దగ్గరకు ఇతరులను అనుమతించలేదు. ఈ కేసులు నమోదైన సమయంలో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. ఇదిలా ఉండగా.. గతంలో కూడా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఏప్రిల్ 2024లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల విచారణ నిమిత్తం ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఇది ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత కోర్టుకు హాజరుకావడం రెండోసారి. న్యాయమూర్తి వాంగ్మూలం రికార్డ్ చేసి తీర్పు రిజర్వ్ చేసిన అనంతరం రేవంత్ కోర్టు హాల్ నుంచి వెళ్లిపోయారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గతంలో పరువు నష్టం దావా వేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన ఒక కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు బీజేపీ పరువుకు నష్టం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొంటూ.. కాసం వెంకటేశ్వర్లు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు.కాసం వెంకటేశ్వర్లు తన ఫిర్యాదుతో పాటు, రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను కోర్టుకు సమర్పించారు. రేవంత్ రెడ్డిపై ఈ కేసు నమోదైన సమయంలో ఆయన తెలంగాణ పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. రేవంత్ రెడ్డి తనపై నమోదైన ఈ పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ ఇటీవల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, హైకోర్టు కొన్ని సందర్భాల్లో రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చినా.. ట్రయల్ కొనసాగింపును నిలిపివేయడానికి నిరాకరించింది.

## మల్హోత్ర కథ చాలా ఉంది

విషయం ఏమిటంటే, పోలీసులు మల్హోత్రా మూడు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, మిలిటరీ ఇంటెలిజెన్స్ అధికారులు జ్యోతిని విచారించారు. ఇప్పటివరకు ఆమె పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, మరికొన్ని దేశాలను సందర్శించిందని తెలిసింది. హిసార్‌కు చెందిన 33 ఏళ్ల జ్యోతి 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతుంది. గత వారం న్యూ అగ్రసేన్ ఎక్స్‌టెన్షన్‌లో ఆమెను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన విషయం ఏమిటంటే, మల్హోత్రాపై ప్రభుత్వ రహస్యాల చట్టం, భారతీయ శిక్షాస్మృతి నిబంధనల కింద కేసు నమోదు చేశారు. గత రెండు వారాల్లో గూఢచర్య ఆరోపణలపై పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అరెస్టు చేసిన 12 మందిలో మల్హోత్రా ఒకరు. పోలీసుల ప్రకారం, ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత భారతదేశం, పాకిస్థాన్ మధ్య నాలుగు రోజులపాటు జరిగిన ఘర్షణ సమయంలో కూడా మల్హోత్రా దానిష్‌తో టచ్‌లో ఉంది. హిసార్ పోలీసులు ఆమె నుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, మరికొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ సందర్భంగా ఇటీవల పోలీసులు కురుక్షేత్రకు చెందిన ఒక వ్యక్తిని కూడా విచారించారు, అతను వీసా సలహా సేవలను అందిస్తున్నాడు. పోలీసులు అతని నుంచి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పోలీసులు ఇప్పటివరకు మల్హోత్రాకు ఏదైనా సైనిక లేదా రక్షణ సంబంధిత సమాచారం ఉందని చూపించే ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. ఆమె నాలుగు బ్యాంక్ ఖాతాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మల్హోత్రా పాకిస్థానీ గూఢచర్య సంస్థ అధికారిని వివాహం చేసుకుందని లేదా మతం మార్చుకుందని ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లేవు.గూఢచర్య ఆరోపణలపై విచారణలో ఉన్న మరో యూట్యూబర్ నవనీకుర్ చౌదరి, ఏదైనా విచారణ సంస్థతో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. చౌదరి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రోహ్తక్‌కు చెందిన చౌదరి, మల్హోత్రా పాకిస్థాన్ హైకమిషన్‌లో ఒక కార్యక్రమంలో అభిమానిగా తనను కలిసిందని అన్నారు.చౌదరి, "నేను ఆ రోజు ముందు జ్యోతిని వ్యక్తిగతంగా కలవలేదు. నేను ఆమెను అంతకు ముందు ఎప్పుడూ కలవలేదు." అని అన్నారు. 'యాత్రి డాక్టర్' అనే యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతున్న చౌదరి, 'ఎక్స్'లో ఒక వీడియోలో పాకిస్థాన్‌ను ఒకసారి మాత్రమే సందర్శించానని అన్నారు.చౌదరి తండ్రి "మీడియా ట్రయల్ జరుగుతోంది. మా మొత్తం కుటుంబం సమస్యల్లో ఉంది. నేను బ్యాంక్ ఉద్యోగిని, కానీ దీనివల్ల నేను ఆఫీసుకు వెళ్లలేకపోతున్నాను. నేను, నా భార్య ఇద్దరం గత రెండు రోజులుగా ఏమీ తినలేదు." అని అన్నారు.

## కరోనా కేసులు

30 పడకలతో కోవిడ్ వార్డ్ వార్డును ఏర్పాటు చేశారు. కోవిడ్ భయంతో అనవసరంగా ఆందోళనకు గురి కావొద్దని గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ వెల్లడించారు. కరోనాను ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఓపీ భవనం రెండో అంతస్తులో ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని చెప్పారు. కాగా, JN.1 వేరియంట్ లక్షణాలు సాధారణంగా తేలికపాటివిగా ఉంటున్నాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, అలసట వంటివి ప్రధాన లక్షణాలు. చాలా కేసుల్లో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపులో ఉంచడానికి అప్రమత్తంగా ఉంది. పర్యవేక్షణ, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్, ICMR ఫ్రేమ్‌ల ద్వారా నిఘా కొనసాగుతోంది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం కూడా కేసుల పెరుగుదలకు ఒక కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, తరచుగా చేతులు కడుక్కోవడం మరియు అవసరమైతే కోవిడ్19 టీకా తీసుకోవడం వంటివి పాటించాలని అంటున్నారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## డిమాండ్.. సప్లై మధ్య తేడా..

సూచించారు.రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ.500కు కంపెనీల ద్వారా కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోళ్లు చేయాల్సి ఉందని అధికారులు మునిల్వలను కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. హెచ్డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి లేఖ రాశారు. పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సీఎం అన్నారు.మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు.. తిరుమలకు వచ్చే భక్తులకు టీటీడీ మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి.. రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడి చిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

# సర్వోన్నత వ్యవస్థల మధ్య ఎందుకీ సంవాదం

మన దేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారం జరుగుతుంది. ఈ దేశంలో నియంతృత్వానికి చోటు లేదు. ఏకచత్రాధిపత్యానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగాలని రాజ్యాంగంలో అనేక నిబంధనలు పొందుపరిచారు.





సాధారణంగా రాజ్యాంగం ఇచ్చిన నిర్వచనం ప్రకారం రాష్ట్రపతి అంటే ఈ దేశానికి సర్వస్వం. ఒకరకంగా రాష్ట్రపతిని నిలువెత్తు రాజ్యాంగానికి ప్రతీకగా భావించాల్సి ఉంటుంది. మనదేశంలో వెలువడే ప్రతి ఉత్తర్వుపైన రాష్ట్రపతి సంతకం కచ్చితంగా ఉంటుంది. పరిపాలనలో నేరుగా జోక్యం చేసుకోకపోయినప్పటికీ.. మనదేశంలో సాగుతున్న పరిపాలన మొత్తం రాష్ట్రపతి కనుసన్నల్లోనే నడుస్తూ ఉంటుంది. మన దేశానికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి తో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇక మన దేశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తిని డిసైడ్ చేసే రైట్.. దానికి సంబంధించిన అఫీషియల్ గెజిట్ డిక్లేట్ చేసే రైట్ ఇండియన్ ప్రెసిడెంట్ కు ఉంటుంది. అంతేకాదు ఎంతటి గొప్ప గొప్ప స్థానంలో ఉన్న వ్యక్తులైనైనా సరే.. వారు తప్పులు చేస్తే అభిశంసించి ఆస్థానం నుంచి బయటికి పంపించే అధికారం కూడా మన దేశ పార్లమెంటుకు ఉంటుంది. దానికి ఆమోదముద్ర వేసే హక్కు కూడా రాష్ట్రపతికి ఉంటుంది.. ఇలా చెప్పుకుంటూ పోతే మన రాజ్యాంగంలో ఎన్నో విశేషాలు.. ఎన్నో విశిష్టమైన నిబంధనలు కనిపిస్తూనే ఉంటాయి.మన దేశంలో వ్యవస్థలన్నీ అత్యంత కీలకంగా ఉంటాయి. అలాగని ఒక వ్యవస్థ గొప్పది.. ఇంకో వ్యవస్థ తక్కువని రాజ్యాంగం చెప్పలేదు. ఇక మన దేశానికి సంబంధించి ముఖ్యంగా మూడు కీలక వ్యవస్థలు ఉంటాయి. శాసన, న్యాయ, కార్య నిర్వహణ వ్యవస్థలు కలిసికట్టుగా పనిచేస్తాయి. అయితే రాజ్యాంగం ప్రకారం న్యాయ వ్యవస్థకు ఒక అదనపు అధికారం ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం

**తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం సర్వోన్నత న్యాయస్థానం దాకా వెళ్ళింది.. అయితే గవర్నర్లు పంపించే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం లోని 201 అధికరణ ప్రకారం ప్రెసిడెంట్ కు డెడ్ లైన్ విధించింది. అయితే ఈ విషయంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏకంగా ప్రశ్నావళిని సందిస్తూ మే 13న ఒక లెటర్ రాశారు. కాదు అందులో 143 అధికరణ ప్రకారం గవర్నర్లు, రాష్ట్రపతికి డెడ్లైన్ విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అధికరణ 201 కింద ఇండియన్ ప్రెసిడెంట్ డిసైడ్ చేసే నాన్ ఆబ్జెక్షన్స్ పై సర్వోన్నత న్యాయస్థానం డిఫరెంట్ వెర్ డిక్ట్స్ ఇచ్చిందని రాష్ట్రపతి గుర్తు చేశారు.**

ఏ నిర్ణయమైనా సరే అమలు జరుగుతున్న తీరును పరిశీలించడం.. ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఎదురైతే నేరుగా రంగంలోకి దిగడం.. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి హక్కులు సర్వోన్నత న్యాయస్థానానికి ఉంటాయి. దేశం ఏదైనా కష్టకాలంలో ఉన్నప్పుడు కీలక నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే రాష్ట్రపతి కార్యాలయం న్యాయవ్యవస్థను సంప్రదిస్తుంది. అవసరమైతే ఏవైనా సలహాలు తీసుకుంటుంది.ఇంతటి దృఢమైన రాజ్యాంగ ఉన్న మనదేశంలో.. నష్టపోగా కొత్త సమస్య ఏర్పడింది.

అది కూడా రాజ్యాంగం ఆధారంగానే తలెత్తింది. అదేంటంటే రాష్ట్రపతి గవర్నర్లకు సంబంధించిన నిర్ణయాధికారాల విషయంలో ఒక బార్డర్, టైం పీరియడ్ విధించవచ్చా.. దానిని న్యాయ వ్యవస్థ శాశించగలదా అనేది చర్చకు దారితీస్తోంది. ఇక ఈ విషయం మీద దేశ సర్వోన్నత న్యాయస్థానం మూడు నెలల కాలంలో.. తన వద్దకు వచ్చిన ఒక దస్త్రాన్ని వెంటనే పూర్తిచేసి పంపాలని డెడ్ లైన్ విధించింది. ఒకవేళ అలా చేయని పక్షంలో ఆ బిల్లును ఓకే చేసినట్టుగానే భావించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.ఎప్పుడైతే ప్రధాన న్యాయస్థానం ఆ మాట చెప్పిందో.. రాష్ట్రపతి రంగంలోకి దిగారు. సుప్రీంకోర్టుకు ఈ విషయంలో ఏకంగా ఒక లెటర్ రాశారు. దీంతో దేశంలో అత్యంత బలవంతమైన రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఇది సంకట పరిస్థితిని తీసుకొచ్చింది.. రాష్ట్ర పరిపాలనలో కీలకమైన గవర్నర్లు పంపించే బిల్లుల విషయంలో.. ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవడానికి డెడ్ లైన్ విధిస్తూ సర్వోన్నత నేస్తానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. అంతేకాదు సర్వోన్నత న్యాయస్థానానికి ఏకంగా పద్నాలుగు ప్రశ్నలు సంధించారు. అంతేకాదు తన అధికార పరిధిని ప్రశ్నించి.. ఏకంగా కాల పరిమితి విధించే స్థాయి సర్వోన్నత న్యాయస్థానానికి ఉందా అని రాష్ట్రపతి ఒక ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం సర్వోన్నత న్యాయస్థానం దాకా వెళ్ళింది.. అయితే గవర్నర్లు పంపించే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం లోని 201 అధికరణ ప్రకారం ప్రెసిడెంట్ కు డెడ్ లైన్ విధించింది. అయితే ఈ విషయంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏకంగా ప్రశ్నావళిని సందిస్తూ మే 13న ఒక లెటర్ రాశారు. కాదు అందులో 143 అధికరణ ప్రకారం గవర్నర్లు, రాష్ట్రపతికి డెడ్లైన్ విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అధికరణ 201 కింద ఇండియన్ ప్రెసిడెంట్ డిసైడ్ చేసే నాన్ ఆబ్జెక్షన్స్ పై సర్వోన్నత న్యాయస్థానం డిఫరెంట్ వెర్ డిక్ట్స్ ఇచ్చిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. దీనిపై లెఫ్ట్ పార్టీ లతోపాటు, తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా విమర్శలు చేశారు.. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్రపతి ఎలా వివరణ కోడతారని వారు ప్రశ్నించారు..ఒక రకంగా చూస్తే పార్లమెంట్లో ఎలాంటి చట్టం చేయాలనే విషయంపై ఎవరూ జోక్యం చేసుకోలేరు. చేసిన చట్టానికి సంబంధించి ఓకే చెప్పే విషయంలో ప్రెసిడెంట్ రైట్స్ ను క్వశ్చన్ చేయలేరని ఇంటలెక్చువల్స్ అభిప్రాయపడుతున్నారు.. కొన్ని చట్టాలు రాజ్యాంగానికి సంబంధించి అనుకూలంగా ఉండకపోవచ్చు. ప్రజల ప్రయోజనాలకు ఇబ్బందికరంగా ఉండొచ్చు. అయితే ఇలాంటి చట్టాలను నిలుపు చేయాల్సిన అవసరం ఉంటుందని కొంతమంది అంటుంటే.. అయితే ఒక పకడ్బందీగా డెడ్లైన్ లేకుంటే ప్రజలకు ప్రయోజనాలు దూరమవుతాయని వాదించేవారు కూడా ఉన్నారు.. రాష్ట్రపతి రాసిన లేఖలో.. ఏకంగా ప్రశ్నల పరంపర ఉన్న నేపథ్యంలో.. సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## 103 రైల్వేస్టేషన్లు పున: ప్రారంభం

ఏకకాలంలో పునరాభివృద్ధి చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో కూడా 40 రైల్వే స్టేషన్ల తీర్చిదిద్దుతున్నామన్నారు. 2026 నాటికి, ఈ స్టేషన్లు స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా అభివృద్ధి చేయబడతాయన్నారు. ఈ 40 స్టేషన్లతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.నాంపల్లి (హైదరాబాద్) రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 350 కోట్లు కేటాయించింది. వచ్చే ఏడాది ఈ రెండు స్టేషన్‌లను తిరిగి ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 5,337 కోట్లు కేంద్రం కేటాయించింది. అలాగే కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని ప్రధానమంత్రి మంజూరు చేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ స్టేషన్‌ను ఈ సంవత్సరం దసరా సందర్భంగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు అంకితం చేస్తామన్నారు కిషన్ రెడ్డి.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా MMTS ఫేస్2 ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతు లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో MMTS ఫేస్2 నిర్మాణ పనులు దాదాపు రూ.1,000 కోట్ల వ్యయంతో ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్టకు MMTS ఆమోదం పొందింది. త్వరలో రూ. 400 కోట్లతో పనులు ప్రారంభమవుతాయన్నారు కిషన్ రెడ్డి. 121 మానవరహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించాం. 203 కొత్త రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43 ROBలు, 45 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కేంద్రం నిర్మించింది. అభివృద్ధిని తక్కువ చేసి ట్విట్టర్‌లో విమర్శించే మాజీ మంత్రి వాస్తవాలను అర్థం చేసుకోవాలని హితవు పలికారు కిషన్ రెడ్డి. 174 స్టేషన్లలో హైస్పీడ్ వైఫై సౌకర్యం, 88 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ. 580 కోట్లతో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో, తెలంగాణలో రైల్వే అభివృద్ధి విప్లవాత్మక రీతిలో జరుగుతుంది.రాష్ట్రంలోని అనేక రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి, ఇది పురోగతిని నెమ్మదిస్తోంది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విస్తరణ కోసం భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులతో తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందని.. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి.

## 5 లక్షల మంది యువతకు 6,250 కోట్లు ఆర్థిక సహాయం




జయభేరి, హైదరాబాద్, మే 22:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. యువతకు ఉపాధి కల్పన నుండి గ్రామీణాభివృద్ధి వరకు.. వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (SLBC) సమావేశంలో బ్యాంకర్లను ఉద్దేశించి ప్రసంగించారు. జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో బ్యాంకర్ల తోడ్పాటు అవసరమని ఆయన అన్నారు. 202526 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

ఆర్థిక వ్యవస్థకు బ్యాంకులు వెన్నెముక వంటివని, వాటి పటిష్టత సమాజ ప్రగతికి, రాష్ట్ర పురోభివృద్ధికి అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోనియువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి.. ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని రూపొందించినట్లు డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకానికి రూ.6,250 కోట్లు ఆర్థిక సహాయంగా అందించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి.. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిపెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ బృహత్తర పథకం అమలులో అన్ని బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని.. యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారిని వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దే ఒక సమగ్ర కార్యక్రమమని ఆయన అన్నారుప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని.. ఇది రైతులకు అధిక ఆదాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. రైతుల రుణ భారాన్ని తగ్గించేందుకు రూ.21 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీకి సంబంధించిన నిధులను ఇప్పటికే బ్యాంకుల్లో జమ చేశామని.. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా.. రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ చర్యలు వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని తీసుకువచ్చి.. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.ఈ సమావేశంలోనే వీటితో పాటు.. అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి 'ఇందిర సౌర గిరి జల వికాస పథకం' తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. రూ.12,600 కోట్లతో రూపొందించిన ఈ పథకం ద్వారా అటవీ హక్కుల చట్టం పట్టాలు ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. ఇది గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయాన్ని సుస్థిరం చేయడమే కాకుండా.. వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది. ట్యాంక్ బండ్‌పై ఫుడ్ స్టాల్.. పత్తర్ కా ఘోష్ రుచి చూసిన డిప్యూటీ సీఎం భట్టిరానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళుతోందని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నామని.. ఇది ఉన్నత విద్యను అభ్యసించడానికి వారికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని.. పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన శిక్షణ ఇందులో ఇప్పిస్తామని తెలిపారు. ఇది యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచుతుందన్నారు. ప్రభుత్వం మూసీ నది పునర్జీవం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు.. రీజినల్ రింగ్ రోడ్డు మధ్య వివిధ క్లస్టర్లతో పారిశ్రామికీకరణ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# వరి వేస్తే "ఉరి" అన్న బిఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి

- గ్రామాల్లో తిరగడం కాదు, దమ్ముంటే కేసీఆర్ ఫాంహౌజ్ వీడేలా చేయండి
- ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది
- కాలేశ్వరం అవినీతితో కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం
- అందుకే... అన్నదాతలను రెచ్చగొడుతున్న పనికిమాలిన నేతలు
- కేవలం మూడు రోజుల్లోనే... రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**జయభేరి, గజ్వేల్, మే 22 :**
జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.
తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను చీపుర్లు, చెప్పులతో కొట్టడం ఖాయమని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రతిపక్ష నేత హోదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నేతలు, ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాలేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు.
గత పదేండ్ల కాలంలో కేసీఆర్ కేవలం రూ లక్ష రుణమాఫీ చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు.
గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం గ్రూపులు కట్టిన ఈ నేతలు గ్రామాల్లో తిరుగుతుండడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి కర్ణకార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షుడు అజహర్ గడేపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ లక్ష్మణ్ చెప్యాలా శేఖర్ సురేష్ కొండల్ రెడ్డి బాబూ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**జయభేరి, తుర్కపల్లి, మే 22:**
తుర్కపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు హనుమాన్ ర్యాలీని గ్రామస్తులు, భక్తులు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శోభాయాత్రకు సహకరించిన దాతలు గుండెబోయిన భరత్, పిడుగు ప్రశాంత్ ,బోయిని కిరణ్, డొంకెన వంశీ, పల్లె శివప్రసాద్, పిడుగు వెంకటేష్ ,ఆకుల సాయిరాం, పాముల బాలకృష్ణ, వంగాల ఉదయ్ కుమార్, బొల్లారం కిరణ్ కుమార్, బింగి బాలయ్య, ఆకుల భాస్కర్ ,నాగపురి యాదగిరి, తిప్పారం నాగేష్,కళాశికం బాను లతా, కసిరబోయిన శివకృష్ణ ,ఎల్ జె అయ్యంగార్ బేకరీ, తలారి నరేష్, ఆకుల బాలరాజు, తలారి రాజు, కళాసికం సునీల్, పబ్బోజు రఘురాములు, బోయిని శశి కుమార్, మడిగే వెంకటస్వామి, ఉప్పల భాస్కర్, పిట్టల మహేష్, పబ్బోజు విష్ణు చారి, గుడిమెట్ల లీల ఆదినారాయణ రెడ్డి ,హనుమాన్ స్టీల్ సిమెంట్ షాప్, కోట కార్తీక్, ఎడపల్లి మహేష్, ఆకుల భాస్కర్, ఖలీల్ ,డాక్టర్ సత్యం, సోమోల కరుణాకర్, గంగారబోయిన శివ, బోయిని తరుణ్ ,గంగరబోయిన కార్తీక్, శంకర్, కందుకూరి నరేష్, సామల నర్సింలు, సుంకి శివ, బోయిని సంతోష్, ఆకుల బాలరాజు, పసుపునూరి మహేష్, యాసల్ల తేజ తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలి



**జయభేరి, తుర్కపల్లి, మే 22 :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలు చేయాలని అన్నారు. బోధనా సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ వనం వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. మాలతి, మండల రిసోర్స్ పర్సన్లు అశోక్, సైదులు, సంపత్ రెడ్డి, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.



## సీబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకం దారుణం

**జయభేరి, దేవరకొండ :**
పేదలు, యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేసీఆర్ ఎలాంటి నిబంధనలను పెట్ట లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సీబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ఆయుతుంది అనడం దారుణం బిఆర్ఎస్ నాయకులు ఖాదర్ బాబా ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## తడిసిన వరీ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- 2 రోజులలో వరి ధాన్యం కొనకపోతే రాజీవ్ రాగానే దిగ్బంగం చేస్తాం



**జయభేరి, గజ్వేల్, మే 22 :**
గజ్వేల్లో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని గజ్వేల్ నియోజక వర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్రంలో పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయగా, ప్రభుత్వ యంత్రాంగం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. కెసిఆర్ పుణ్యమా అని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వేల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి రాగా, ఆ పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రోడ్ల వెంట ధాన్యం పుష్కలంగా కనిపిస్తుండగా, లారీలు, గన్ని బ్యాగులు, కూలీల కొరత పేరిట ప్రభుత్వం రైతులను ఆవేదనకు గురి చేస్తుందని ఆరోపించారు. రైతుల ఆగ్రహానికి గురికాకముందే వడగండ్లు, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా, జీర్ణించుకోలేని కాంగ్రెస్ ఆయనపై అవినీతి మచ్చ వేస్తూ నోటీసులు పంపించడం సిగ్గుచేటని నిలదీశారు. ఇచ్చిన హామీల అమలు, చేసిన తప్పులు సరిదిద్దుకోవాల్సిన రేవంత్ రెడ్డి అవేమీ పట్టించుకోకుండా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం కేసీఆర్ చేసిన తప్పా? అని వారు ప్రశ్నించారు. రైతులను తప్పుదోవ పట్టించడం కాకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రెండు రోజుల్లో ధాన్యం ట్రాక్టర్లతో రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆ పార్టీ నేతలను ప్రజలు చీపుర్లతో నిలదీయాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నిలిపివేయగా, పంట రుణమాఫీని పూర్తిస్థాయిలో వర్తింపజేయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్లు, నాయకులు వంటేరు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, గుంటుకు రాజు, నర్సింగరావు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న జాలే



**జయభేరి, నేరేడుగొమ్ము :**
నేరేడు గోమ్ము మండలంలోని బచ్చాపురం గ్రామానికీ చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీమతి శ్రీ కేతావత్ సుజాత సోమాని నాయక్ కుమారులు (మోక్షిత్ సాయి దీక్షిత్) ల నూతన పట్టు వస్త్రాలంకరణ (పట్టు పంచ) మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినమన నాయకులు జాలే నరసింహా రెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, గట్టు రాజేందర్ రెడ్డి, ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వెంకులు, రాములు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన్ మొదటి అంతస్తు పనులు ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ మొదటి అంతస్తు మిగిలిన పనులను ఈ రోజు స్థానిక శాసనసభ సభ్యులు నేనావత్ బాలునాయక్ కొబ్బరకాయ కొట్టి ప్రారంభం చేసినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కోశాధికారి పంగునూరు లింగయ్యలు శాసన సభ్యులు బాలునాయక్ ని శాలువతో సత్కరించినారు. MLA మాట్లాడుతూ మా గురువర్యులు పెద్దలు తలపెట్టిన భవన నిర్మాణమునకు అవసరమైన సహకారం అందిస్తాను అన్నారు. హాజరైన పెన్షనర్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాధవ రెడ్డి, సిరాజ్ ఖాన్ సినీయర్ కాంగ్రెస్ నాయకులు, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,పడమటి శాంతకుమారి,కార్యవర్గ సభ్యులు బోలుసాని సత్యనారాయణ, గుమ్మడవల్లి కోటయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కాషమళ్ళ చెన్నయ్య, అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కాంటాక్ట్ కార్మికులను తొలిగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి




**జయభేరి, పరవాడ:**
విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న సమ్మెకు మద్దతుగా గురువారం పరవాడ ఫార్మాసిటీ సింహాద్రి జంక్షన్లో విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతుగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం కోసం అనేక కుట్రలు చేస్తుంది స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన కార్మికులను కార్మిక చట్టాలను ఉల్లంఘించి 4000 మందిని తొలగించింది. మరో 2600 మందిని స్టీల్ యాజమాన్యం ప్రయత్నాలు చేపడుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్టీల్ ప్లాంట్ ను పరిరక్షిస్తామని పోరాటాల్లో పాల్గొని హామీ ఇచ్చింది. అధికారం వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ రక్షించకపోగా మరింత వేగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేసే విధంగా ఉద్యోగులను, కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తున్నది పైగా పోలీసులతో తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నది ఇటువంటి విధానాలను కూటమి ప్రభుత్వం మానుకొని స్టీల్ ప్లాంట్ ను రక్షించి తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగ అప్పారావు, రమణ, రాము, అప్పారావు, అప్పలనాయుడు, తాతబాబు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తెమెట్టెలు బహుకరణ

- బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్



**జయభేరి, మార్కుక్, మే 22 :**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మేకల రజిత రమేష్ కూతురు వైశాలి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు పాములపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ యూత్ ప్రెసిడెంట్ చిన్న బోయిని మురళి కృష్ణ చెక్కల నర్సింలు ఉప్పరి యాదగిరి బోయిని గండయ్య ప్రభాకర్ రాజు స్వామి కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**జయభేరి, కరీంనగర్:**
దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906 1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్, రేప్ కేసులో నిందితుడు అరెస్టు

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**
బాలానగర్ పియస్ పరిదిలో 2023లో నమోదైన మైనర్ బాలికపై కిడ్నాప్& రేప్ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడు రాబిన్ సన్(25) ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ప్రేమ పేరుతో రాబిన్ సన్ మైనర్ బాలికను వైజాగ్ తీసుకెళ్లి 2రోజులు అత్యాచారం చేసాడు. కిడ్నాప్, రేప్ కేసులో 2సంవత్సరాలుగా తప్పించుకు తీరుగుకున్న రాబిన్ సన్ ను చివరకు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. డీసీపీ సురేష్ కుమార్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు..



## ఘనంగా హనుమాన్ జయంతి

- రామ నామ స్మరణతో పులకించిన భక్తజనం
- మండల దీక్ష పూర్తి చేసి వీరమళ్లకు బయలుదేరిన స్వాములు

**జయభేరి, శామీర్ పేట్, మే 22:**

శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలోని రామాలయం, నడింగడ్డ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం రామ హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగింది. హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని హనుమాన్ మాల ధారణ స్వాములు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్ గురుస్వామి, సతీష్ గురుస్వామిల ఆధ్వర్యంలో 50 మంది హనుమాన్ మాల ధారణ స్వాములు మండల దీక్ష పూర్తి చేసుకుని వీరమళ్ళకు బయలుదేరారు. హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా హనుమాన్ రామ నామ స్మరణలతో భక్తులు హోరెత్తించారు.

## ఘనంగా భరిణికంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలం భరణికం గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యక పూజా కార్యక్రమాలు చేశారు. మొదటగా భరణకము మాజీ సర్పంచ్ బోండా తాతారావు రామలక్ష్మి దంపతులు, దాట్లగణేష్ రాజు బంగారు మణి దంపతులు పీవీ సత్య రావు దంపతులు తదితరులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త లు మాజీ సర్పంచ్ బొండా తాతారావు, దాట్ల గణేష్ రాజు, పీవీ సత్యా రావ్, పెద్ది శెట్టి రామారావు పెద్దిశెట్టిసత్యా రావు , యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రారంభించారు .చుట్టుపక్కల ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్



**జయభేరి, పరవాడ :**

ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక శాసనసభ సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో పెందుర్తి నియోజవర్గానికి సంబంధించి పరవాడ మండలం,పెదగంట్యాడ మండలం మరియు జీవీఎంసీ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల యొక్క సమస్యల సంబంధించిన వినతి పత్రాలు మరియు ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతన పరిష్కరించడం జరుగుతున్నదని ఎమ్మెల్యే కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పిర్యాదు అందించే ఫిర్యాదు దారుడు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ నంబర్ మరియు మొబైల్ నంబర్ను సమర్పించే వినతి పత్రంలో తప్పనిసరిగా నమోదు చేయవలసిందిగా కోరారు.

## నిరుపేద కుటుంబనికి పూస్తే మట్టెలు అందజేతా..



**జయభేరి, వర్గల్, మే 22 :**

నిరుపేద మహిళకు పెండ్లికి వారి తల్లిదండ్రులకు పూస్తే మట్టెలు అందజేసి శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్ అండగా నిలిచారు. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన సాకలి అశోక్ కూతురు వివాహానికి పూస్తే మట్టెలు అందజేసి ఆర్థికగా తోడున్నారు. ఎందరో ఆడ బిడ్డలకు పూస్తే మట్టెలు సహాయం చేస్తూ తన మానవత్వనీ చాటుకున్నారు. దయానియ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాని అదుకోవడానికి చిరు సహాయం అందించామన్నారు. వీలైనంత వరకు సహాయం చేస్తానని వారు తెలిపారు.

# శ్రీ విష్ణు శివాలయంలో ఘనంగా జరిగిన బ్రహ్మోత్సవాలు

- ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవం
- ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు

**జయభేరి, శామీర్ పేట్, మే 22:**



మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి లోని అక్కన్న మాదన్న లు నిర్మించిన అతి పురాతనమైన శ్రీ విష్ణు శివాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శివపార్వతులు, లక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు మంత్రోచ్ఛారణల నడుమ కన్నులపండువగా నిర్వ హించారు.ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని, వాయిద్యగోష్టి నిత్య అర్చన వీరాంజనేయ స్వామి వారికీ సింధూర అభిషేకం నిర్వహించిన అనంతరం వీరాంజనేయ స్వామి దేవాలయం నుండీ ఎదుర్కోలు నిర్వహించి అనంతరం శ్రీ దేవి భూదేవి సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించడానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవం అనంతరం జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది.స్వామి వారి విగ్రహాలను గ్రామ పుర వీధుల గుండా ఊరేగించగా , శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సంస్కృతి తెలంగాణ వారి అన్నమయ్య సంకీర్తన నాట్యంజలి కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కల్యాణ మహోత్సవానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఉద్దెమర్రి నర్సింహా రెడ్డి లు హాజరవగా. వారిని ఆలయకమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బట్టీల చెంతే బాల్యం

## ఇటుక బట్టీలో బాల్యం బందీ..

- పట్టించుకోని అధికారులు
- ఇటుకల తయారీలో తల్లిదండ్రుల వెంటే
- నిబంధనలు పట్టించుకోని నిర్వాహకులు

**జయభేరి, శామీర్ పేట్, మే 22 :**



ఇటుక బట్టీల నిర్వహణ కోసం ఇతర ప్రాంతాల నుంచి కార్మికుల కుటుంబాలను తీసుకువస్తున్న బట్టీల యజమానులు వారి సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. కార్మికులకు కనీస వసతులు కల్పించకపోగా, వారి పిల్లల ఆలనాపాలనా పట్టించుకోవడం లేదు,ఓ ఇటుక బట్టీలో బాల కార్మికులచే పనులు చేయిస్తూ వారిని వేధిస్తున్నాడు ఓ యజమాని ఈ ఉదంతం మేడ్చల్ జిల్లా కేశవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని జగ్గంగూడ లో వెలుగు చూసింది. గ్రామంలోని తోకల మాధవరెడ్డి ఇటుక బట్టీలో సుమారు 28 కుటుంబాలు పని చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఇటుక బట్టి యజమాని అయిన మాధవరెడ్డి కార్మికులను వేధిస్తున్నాడని, అంతే కాకుండా బాలకార్మికులను పనిలో పెట్టుకుని వెట్టి చాకిరి చేయిస్తూ బాండెడ్ లెబర్లను పనిలో పెట్టుకున్నాడంటూ బట్టలో పనిచేసే ఓ వ్యక్తి తన సొంత రాష్ట్ర మైన ఒడిశాకు వెళ్లి అక్కడ ఓ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దీంతో వెంటనే స్పందించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు , లేబర్ అధికారులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు కలిసి ఈ విషయాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అక్కడకు వెళ్లి విచారించాల్సిందిగా తహసీల్దార్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, లేబర్ అధికారులు కలిసి ఇటుక బట్టి వద్దకు వెళ్ళి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా మొత్తం 28 కుటుంబాలకు చెందిన 92 మంది ఇక్కడ పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఇందులో 7 గురు బాలకార్మికులు, ఇద్దరు బాండెడ్ లేబర్లు ఉన్నట్లు తహసిల్దార్ గుర్తించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీనీ సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఇందులో బాల కార్మికులు, బాండెడ్ లేబర్లు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దీనిపై లేబర్ అధికారులకు నివేదిక సమర్పిస్తామని, అనంతరం ఇటుక బట్టి యజమానిపై కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఇక్కడ పనిచేస్తున్న వారిని సొంత రాష్ట్రాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ అధికారి సాయి కుమార్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఇంతియాజ్, శామీర్ పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, సీఐ శ్రీనాథ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధాలతో హనుమాన్ జయంతి వేడుకలు

- ఆలయ పూజా కార్యక్రమలలో పాల్గొన్న గ్రామ ముఖ్య నాయుకులు చుక్కా, పైల

**జయభేరి, పరవాడ :**



పరవాడ గ్రామంలో హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా పరవాడ సినిమహల్ జుంక్షన్ వద్ద, సబ్ స్టేషన్ వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం లో వై కా పా రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్కా రామునాయుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకోవడం జరిగింది.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తరువాత సబ్ స్టేషన్ ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమంలో పాల్గోని వారి చేతులు మీదగా ప్రారంబోత్సవం చేశారు.

ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ, అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశనిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమ సొంతమని వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయలు వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ RECS చైర్మన్ చల్ల కనకరావు, పైల రాధ కృష్ణ, 10 వ వార్డు మెంబెర్ పైల అప్పలనాయుడు, గండి సత్య నారాయణ,గండి శ్రీనివాసరావు, రెడ్డి నగేష్, బొద్దపు అయ్యబాబు, సోప్ప సతీష్,గణేష్,ఆలయ కమిటీ సభ్యులు,పైడిమాంబ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రంగంలోకి దిగిన హైడ్రా..

- ఉన్నపలంగా కూల్చి వేస్తే తాము ఎక్కడికి వెళ్లాలంటూ వృద్ధుడి ఆవేదన

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని పీర్జాదిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఇక్కడి రహదారులు, ప్రభుత్వ స్థలాలు, శ్మశాన వాటికలు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లలో బుధవారం పర్యటించిన రంగనాథ్.. ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికలను పరిశీలించి కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే గురువారం ఉదయం నుంచే ఇక్కడ కూల్చివేతలు ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ ఆదేశాలతో గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లోని సర్వే నంబర్లు 1, 10, 11లోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూలుస్తున్న క్రమంలో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వారం రోజులు సమయం కూడా ఇవ్వకుండా కూల్చేస్తే.. ఉన్నపలంగా తాము ఎక్కడికి పోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు.

## నీలం మధు వీరాభిమాని చేతిపై పచ్చబొట్టు..?




**జయభేరి, మార్కుక్, మే 22 :**

మెదక్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పై ఉన్న వీరాభిమానంతో ఓ వ్యక్తి ఎన్ఎమ్ఆర్ పచ్చబొట్టు చేతిపై వేయించుకున్నాడు. అలాగే తన అభిమానాన్ని చాటుకున్నాడు. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలో మధు ముదిరాజ్ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈయనకు నీలం మధు అంటే అమితమైన గౌరవం.నీలం మధు పై వీరాభిమానంతో నొప్పిని భరించి మరీ ఎన్ఎమ్ఆర్ చిత్రపటాన్ని పచ్చబొట్టుగా ముద్రించుకున్నాడు. పచ్చబొట్టు కొట్టించుకున్న తర్వాత పచ్చబొట్టు స్టిక్కర్ ను నీలం మధు కు చూపించనునట్లు సమాచారం.

## టెక్కలిలో మన ఊరు మాటామంతి ప్రారంభించిన పవన్ కళ్యాణ్

**జయభేరి, విజయవాడ:**

ప్రజా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేడు వెండి తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన ఊరు మాటామంతి కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ప్రారంభించారు. దీనిద్వారా ఆయన వర్చువల్ గా ప్రజలతో ముఖాముఖీ నిర్వహించారు. ప్రజలంతా థియేటర్ కు చేరుకోగా, ఆయన వారితో మాట్లాడారు. అయితే, థియేటర్లను ఉపయోగించుకొని ప్రజల సమస్యలను తెసుకోవడంతో పవన్ పై ప్రశంసలు కురుస్తున్నాయి.

# ప్రతి సెంటు గుంటకు సాగు నీరు అందిస్తా..

- భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం
- దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తాం
- వచ్చే జూన్ నాటికి అంబాభవాని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి, రైతాంగానికి సాగు నీరు అందిస్తా..
- గత పాలకుల చేతిలో ఎడారిగా మారిన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా..
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జయభేరి, నేరేడుగోమ్ము :**

నేరేడు గోమ్ము మండలంలోని చిన్నమునిగల్ గ్రామ సమీపంలో గల అంబాభవాని లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, రైతాంగానికి సాగు నీరు అందించాలని అధికారులను,కాంట్రాక్టర్ లను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబాభవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు



త్వరలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి భూ నిర్వాసితులకు ఆదుకుంటాం అని అన్నారు. అంబాభవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు 184కోట్ల రూపాయలు మంజూరు అయింది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వచ్చే జూన్ నెల నాటికి త్వరితగతిన పూర్తి చేసి,రైతాంగానికి సాగు నీరు అందించాలని అధికారులకు సూచించారు. AKBR ప్రాజెక్ట్ రెండు నెలలో పూర్తి చేసి, రైతాంగానికి సాగు నీరు అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,ఇరిగేషన్ శాఖ SC బద్రు నాయక్,RDO రమణా రెడ్డి,EE యాలమంద, కామ నెహ్రూ,DE లు,AE లు, కాంట్రాక్ట్ హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, PACs చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్, ఏడ్పుల గోవింద్ యాదవ్, సర్వయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ బాలు నాయక్, సీనియర్ నాయకులు పాప నాయక్, యుగేందర్ రెడ్డి,వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మండల యూత్ అధ్యక్షులు ఆంజనేయులు,యువ నాయకులు సుభాష్ నాయక్, జైపాల్ నాయక్, శేఖర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మరిన్ని నిధులతో డివిజన్ ఆదర్శవంతంగా చేస్తా..

**జయభేరి, ఎల్బీనగర్ :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో హస్తినపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొనడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కావలసిన వివిధ పనుల గురించి మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా సాగర్ రింగ్ రోడ్డు నుండి గుర్రం గూడా వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా టీకేఆర్ కమాన్ నుండి మందమల్లమ్మ చౌరస్తా వరకు నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ పనుల గురించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. అదేవిధంగా హస్తినాపురం టీకేఆర్ ఆర్చ్ నుండి టీకేఆర్ కాలేజ్ వరకు, టికేఆర్ రోడ్ నుండి సాగర్ రోడ్ వరకు ఉన్న జడ్పీ రోడ్డును విస్తరణ గురించి మాట్లాడడం జరిగింది. త్వరలోనే వీటికి సంబంధించిన నివేదికలు అందజేస్తామని సంబంధిత అధికారులు తెలిపారని కార్పొరేటర్ తెలపడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో డివిజన్ ఆదర్శవంతంగా ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది.

## సమస్యలను వినడం నాయకత్వం, వాటిని పరిష్కరించడం సేవ..

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**జయభేరి, హయత్ నగర్ :**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా సిరి హిల్స్ కాలనీలో GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కాలనీలో ఉన్న సమస్యలను వీధి వీధినా పర్యటించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో పార్క్ స్థలం కబ్జా కాకుండా స్వయంగా కాలనీవాసులే ఒకతాటిపై ఉండి కాపాడుకోవడం మరియు పక్కనే ఉన్న మరొక పార్క్ సొంత నిధులతో భవనం నిర్మించుకోవడం కూడా హర్షించదగ్గ విషయమని వారిని అభినందించారు. కాలనీలో ఉన్న భూగర్భ డ్రైనేజీ మరియు ఇంకా కొన్ని లైన్లలో మిగిలి ఉన్న మంచినీరు సరఫరా పైప్ లైన్లు సమస్యపై జలమండలి అధికారులతో అతి తొందరలో మాట్లాడి వెంటనే సాంక్షన్ చేయిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. కాలనీలో నూతనంగా నిర్మించుకున్న ఇల్లుబడ్డ ఇల్లుల వద్ద కరెంట్ స్తంభాలు, విద్యుత్ దీపాలను అదేవిధంగా డ్రైనేజ్, వాటర్ లైన్ పూర్తయిన లైన్లో సీ.సీ రోడ్డును కూడా తొందరలో నిర్మించుకుందామని ఇంకా మిగిలిన సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు నందికొండ రవీందర్ రెడ్డి, బి.శ్రీను, సర్వేశ్వర్ చారి,శంకర్ గౌడ్, ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకటేష్, వీర్ చందర్, ఆంజనేయులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోనే స్కానింగ్..

- అబార్షన్ వికటించి వివాహిత మృతి

**జయభేరి, నల్లగొండ:**



నకిరేకల్ లో ఇంట్లోనే స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసుకొని స్కానింగ్ తీస్తూ లింగ నిర్ధారణ చేస్తున్న వైనం మరోసారి బయటపడింది. నిందితుడు యాదగిరిపై గతంలో పలు కేసులు నమోదు అయ్యాయి. రెండు రోజుల క్రితం సూర్యాపేట జిల్లా మోతే గ్రామానికి చెందిన అనూష అనే మహిళకు స్కానింగ్ తీసి లింగ నిర్ధారణ చేసాడు యాదగిరి . టేకుమట్ల గ్రామానికి చెందిన ఓ ఆర్ ఎం పి అనూషను యాదగిరి ఇంటికి స్కానింగ్ కోసం తీసుకొచ్చినట్లుగా సమాచారం. అనూష కు ఇప్పటికి ఇద్దరు ఆడపిల్లలు మరోసారి ఆడపిల్ల అని నిర్ధారణ చేయడంతో అబార్షన్ కి అనూష కుటుంబ సభ్యులు సిద్ధపడ్డారు. సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనూషకు అబార్షన్ చేయడంతో తీవ్ర రక్తస్రావం తో మృతి చెందింది. అనూష మృతి చెందిన వార్త తెలుసుకున్న స్కానింగ్ చేసిన యాదగిరి పరారీ అయ్యాడు.

## ఏసీబీ వలలో మిషన్ భగీరథ డీఈఈ



**జయభేరి, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లాలో మిషన్ భగీరథ డీఈఈగా పని చేస్తూన్నల ఇస్లావత్ వినోద్ ఒక కాంట్రాక్టర్ వద్ద లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిపోయాడు. నారాయణపేట జిల్లా మక్తల్ లో ఏఈగా పని చేసి, గత ఏడాది బదిలీపై డీఈఈగా ఇస్లావత్ వినోద్ సూర్యాపేటకు వచ్చాడు. మక్తల్ లో పనిచేసినప్పుడు ఎంబీ (మెజర్మెంట్ బుక్) రాసేందుకు కాంట్రాక్టర్ వద్ద రూ.20 లక్షలు లంచం డిమాండ్ చేసాడు వినోద్ . సూర్యాపేటకు బదిలీ అయినప్పటికీ ఎంబీని తన వద్దే పెట్టుకుని, లంచం ఇస్తేనే పని చేస్తానని తేల్చి చెప్పాడు వినోద్. దిక్కుతోచని స్థితిలో ఏసీబీని ఆశ్రయించగా, అధికారుల సూచన మేరకు లంచం ఇస్తానని కాంట్రాక్టర్ ఒప్పుకున్నాడు. సూర్యాపేటలోని కోదాడ బైపాస్ రోడ్డులో ఉన్న ఫుడ్ కోర్టు వద్ద డబ్బులు ఇస్తానని చెప్పడంతో, కారులో వచ్చి కాంట్రాక్టర్ ను ఎక్కించుకొని తీసుకెళ్లాడు. ఏసీబీ అధికారులను గమనించిన వినోద్ కాంట్రాక్టర్ ను కారు నుండి దింపేసి డబ్బుతో పారిపోయాడు. దాదాపు 10 కిలోమీటర్లు వెంబడించి, వినోద్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.



## 120 నుంచి 500 మిలియన్ డాలర్లకు పెరిగిన ఎగుమతులు

**జయభేరి, ముంబై, మే 22:**

టీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023, 24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022, 23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 202425లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022, 23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023, 24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024, 25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి.ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది.

ఈ దేశానికి ఎగుమతులు 2022, 23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తిసంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్‌ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## రాష్ట్రంలో పిడుగుపాటుకు నలుగురు మృతి

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో పిడుగుపాటుకు నలుగురు మృతి చెందారు. నల్గొండ జిల్లా అప్పాజీపేటలో మహిళా రైతు భిక్షమమ్మ (46), మహబూబాబాద్ జిల్లా ఓతాయిలో గొర్రెల కాపరి చేరాలు (55), గుడెంగలో ప్రవీణ్ కుమార్ (27) అనే వ్యక్తి, వనపర్తి జిల్లా మియాపూర్లో కొరవ నాగరాజు (18) అనే యువకుడు పిడుపాటుకు ప్రాణాలు కోల్పోయారు. మరో 4 రోజుల పాటు పిడుగులతో కూడిన వర్షాలు ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.

# ఎరుపెక్కిన ఆక్రమణలు

- కబ్జా చేసిన భూములకు ఎర్ర తోరణాలు
- పోరాడి సాధించుకున్నామంటూ ప్రచారం
- పోరాటాల పరమార్థం ఇదేనా?

**జయభేరి, చర్ల :**



చర్ల మండల కేంద్రంలో భూ కబ్జాలు ఎరుపెక్కుతున్నాయి. కబ్జాలు చేసిన భూములకు ఎర్ర తోరణాలు కట్టి పోరాటాల రంగు పులుముతున్నారు. చర్ల మండల పరిధిలోని విజయ కాలనీ గ్రామంలోని పేద గిరిజనులకు సాగు భూమి కావాలని పోరాటం చేసి పట్టాలు సాధించుకున్న భూమిలో 28 మంది గిరిజనులు వివిధ పంటలు సాగు చేస్తుండగా ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఎర్ర పార్టీ నాయకులు మాత్రం మరొకచోట మూడు ఎకరాల భూమిని ఆక్రమించి 28 మంది గిరిజనులకు ఇచ్చిన భూమి ఇదేనంటూ తమ కబ్జాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. విజయ కాలనీకి చెందిన 28 మంది గిరిజనులకు 2007లో ఒక్కొక్కరికి 40 నుంచి 70 సెంట్ల లోపు ప్రభుత్వ భూమిని సాగు చేసుకోమని పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. అయితే ఆ భూమి ఎక్కడుందో 2020 వరకు చూపించకపోవడంతో 2021లో 28 మంది గిరిజనులు ఓ ఎర్ర పార్టీ ఆధ్వర్యంలో వైకుంఠధామం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఈ విషయం తెలిసినా రెవెన్యూ అధికారు లు మౌనంగా ఉండడంతో ఒక్కొక్కరికి 40 సెంట్ల చొప్పున ఆ ఎర్ర పార్టీ నాయకులే ఆక్రమించిన భూమిని పంచారు. మిగిలిన భూమిని పోరాటం చేసినందుకు గాను అంటూ నాయకులు తీసుకున్నారని వినికిడి.సాగుభూమి కావాలని పోరాటం చేసిన గిరిజనులకు నాయకత్వం వహించిన ఆ ఎర్రపార్టీ నాయకులే విజయ కాలనీ, తాటి గుంపు మధ్య గల సుమారు 3 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి తలా ఇంత వాటాలు వేసుకొని పంచుకొని పాకలు వేసుకున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆక్రమణల గురించి మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుండడంతో ఖంగు తిన్న ఎర్ర పార్టీ నాయకులు గతంలో 28 మంది గిరిజనులకు ఇచ్చిన భూమి ఇదేనంటూ ప్రచారం మొదలు పెట్టారని సమాచారం. కబ్జా చేసిన భూములు ఎక్కడ దక్కకుండా పోతాయోనని ఆక్రమించిన భూముల్లో పార్టీ దిమ్మలు కట్టి చుట్టూ తోరణాలు కట్టారని అక్కడి స్థానికులు తెలుపుతున్నారు. ఈ ఆక్రమణల్లో ఛోటా లీడర్లతో పాటు జిల్లాస్థాయి నాయకులకు కూడా వాటా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిరుపేదల కోసం నిస్వార్థంగా ప్రజా పోరాటాలు చేస్తున్నామని చెబుతున్న ఆ ఎర్ర పార్టీ నాయకులే తమ వెంట నడుస్తున్న పేదలకు అన్యాయం చేస్తూ పోరాటాలను బూచీగా చూపి ప్రభుత్వ భూములను ఆక్రమణ చేయడం ఎంతవరకు సబబని మండల ప్రజలు మండిపడుతున్నారని సమాచారం. పోరాటాల పరమార్థం ఇదేనా..... నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఆస్తులు సంపాదించుకోవడానికేనా పోరాటాలు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తుంది.



### నిద్రావస్థలో రెవిన్యూ శాఖ

మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను ఎవరు పడితే వారు కబ్జా చేస్తుంటే ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లుగా నిద్రమత్తులో జోగుతున్నారు. కబ్జాల గురించి స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో అక్రమణదారులు ఆడింది ఆట పాడింది పాట అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. కాగా ఆ భూముల వైపు విచారణకు రావద్దంటూ తహసిల్దార్ పై ఎర్ర పార్టీ నాయకులు ఒత్తిడి తీసుకొస్తున్నట్లుగా వినికిడి. ఇప్పటికైనా స్థానిక తహసిల్దార్ స్పందించి అక్రమార్కుల ఒత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించి సదరు భూమికి ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

- ఐకెపి సెంటర్ ను పరిశీలిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్.

**జయభేరి, ములుగు, మే 22 :**



మండల పరిధిలోనీ సింగన్నగూడ ఐకెపి సెంటర్ ను గురువారం మండల బిజెపి నాయకులతో కలిసి అధ్యక్షుడు లక్ష్మణ్ సందర్శించారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. వడ్ల కొనుగోలు సక్రమంగా జరుగుతున్నదా లేదా, ఐకెపి సెంటర్ వద్ద ప్రభుత్వం తీసుకున్న ధాన్యానికి సకాలంలో రైతుకు డబ్బులు జమ అవుతున్నదా లేదా అని ఆరా తీశారు.ఇప్పటి వరకు ఎంత ధాన్యము కొనుగోలు చేశారు. ఎంతమంది రైతులు లబ్ధి పొందారు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు అందుతున్నాయా లేదా అని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, మండల సీనియర్ నాయకులు నక్క హరికృష్ణ, దుర్గం మహేష్‌గౌడ్, బాబు ముదిరాజ్, గంగలబోయిన శ్రీకాంత్, ఆరే శ్రీకాంత్, ఇరుకుల ఆనంద్, నక్క ప్రవీణ్ గౌడ్, జోగని అరుణ్ కుమార్, ఎలిగేటి అన్వేష్, ఆరే నరేందర్ ముదిరాజ్, బయ్యారం రాజు గౌడ్, మురాడి బాబు, వల్లకాటి సుధాకర్, ఎలిగేటి అనిల్, వైట్ల నవీన్, సుధాకర్ తదితర పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
సినిమా
06
23-05-2025
శుక్రవారం
jayabheridaily.com



# శ్రీదేవిని తలచుకొని భావోద్వేగానికి గురైన జాన్వీ కపూర్..!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ తొలిసారిగా ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చలనచిత్ర ఉత్సవాల్లో ఒకటైన కేన్స్ ఫిలిం ఫెస్టివల్ 2025లో తొలిసారి సందడి చేసింది. ఈ సందర్భంగా తన తల్లి శ్రీదేవిని తలచుకొని కన్నీరు పెట్టుకుంది. కేన్స్ తమ కుటుంబం, తల్లి శ్రీదేవికి ఎంతో ఇష్టమైన ప్రదేశమని, ఇక్కడ ఎన్నో మధుర జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయని యంగ్ బ్యూటీ పేర్కొంది. వోగ్ ఇండియా కోసం చేపట్టిన 'గెట్ రెడీ విత్ మీ' కార్యక్రమంలో జాన్వీకపూర్ పాల్గొంది. ఈ సందర్భంగా కేన్స్ సిటీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంది. తన తల్లికి ఇష్టమైన ప్రదేశమని.. హాలీడే కోసం వస్తుండేదని.. వరుసగా మూడు నాలుగు సార్లు ఇక్కడే వేసవి సెలవులను గడిపామని జాన్వీ తెలిపింది. శ్రీదేవి కెరీర్‌లోని కీలమైన మైల్‌స్టోన్స్, అవార్డులను సైతం ఇక్కడే కుటుంబంతో సెలబ్రేట్ చేసుకున్నామని చెప్పింది. అవార్డు వచ్చినా.. 'ఇంగ్లీష్ వింగ్లీష్' లాంటి సినిమా ఏదైనా టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రీమియర్ అయినా.. కుటుంబమంతా కలిసి వేడుక చేసుకునేవాళ్లమని పేర్కొంది. ఆమె జీవితంలోని కీలకమైన ఘట్టాలను తాము ఇక్కడే సెలబ్రేట్ చేసుకున్నామని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయ్యింది. కేన్స్‌కు ఈ సారి తండ్రి బోనీ కపూర్, సోదరి ఖుషీ కపూర్ లేకుండానే వచ్చానని.. శ్రీదేవి లేకుండా రావడం విచిత్రంగా.. బాధగా ఉందని తెలిపింది. జీవితంలోని ముఖ్యమైన సందర్భాలన్నింటికీ తనను తీసుకువెళ్లేదని.. ఇప్పుడు తన తల్లిని మిస్ అవుతున్నానని కన్నీటి పర్యంతమైంది.
తన సినీ ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో తల్లి శ్రీదేవి కీలక పాత్ర పోషించిందని.. ఆమె లేకుండా కేన్స్‌లో ఉండడం ఏదో వెలితిగా అనిపిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గత వారం అట్టహాసంగా మొదలైన ఈ ఫెస్టివల్‌కి ప్రపంచంలో ఉన్న ఫేమస్ నటీనటులు అందరు హాజరై సందడి చేసే విషయం తెలిసిందే. హాలీవుడ్ నటీమణులు ఇప్పటికే కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌కి హాజరై రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. అయితే తొలిసారి జాన్వీ కపూర్ కేన్స్ ఫిలిం ఫెస్టివల్ రెడ్‌కార్పెట్ పై అరంగేట్రం చేసి.. ప్రపంచాన్నంతా తనవైపునకు తిప్పుకుంది. ఈ నెల 20న రెడ్ కార్పెట్ అరంగేట్రం కోసం డిజైనర్ తరుణ్ తహిలియానీ రూపొందించిన రోజ్ కలర్ గౌను ధరించి సందడి చేసింది.

# రంగంలోకి ఉస్తాద్ భగత్‌సింగ్



ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పరిపాలనా వ్యవహారాల్లో బిజీగా ఉండటం వల్ల అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న సినిమా షూటింగ్స్ అన్నీ వాయిదా పడుతూ వచ్చాయి. ప్రస్తుతం ఆయన రాజకీయ వ్యవహారాల్ని చూసుకుంటూనే సినిమాల కోసం కూడా కాస్త సమయాన్ని కేటాయిస్తున్నారు. ఇప్పటికే 'హరిహరవీరమల్లు' షూటింగ్‌ని పూర్తి చేశారు కూడా. ప్రస్తుతం 'ఓజీ' షూటింగ్‌లో ఆయన బిజీగా ఉన్నారు.
తాజాగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌ను కూడా జూన్‌లో మొదలుపెట్టనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. హరీష్‌శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. ఇందులో పవన్‌కల్యాణ్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నదని మేకర్స్ తెలిపారు. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో అశుతోష్ రానా, నవాబ్‌షా, గౌతమి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: ఆనంద్‌సాయి, రచనదర్శకత్వం: హరీష్‌శంకర్.



# సీరియస్ అవుతున్న కన్నడ ప్రజలు..

మిల్కీ బ్యూటీ తమన్నా ఈ మధ్యకాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగు, తమిళ్ తో పాటు బాలీవుడ్ లోనూ ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. తెలుగులో రీసెంట్ గా ఓదెల 2 సినిమాలో నటించింది. అయితే ఇప్పుడు ఈ చిన్నది ఊహించని చిక్కుల్లో పడింది. తమన్నా పై కన్నడ ప్రేక్షకులు సీరియస్ అవుతున్నారు. తమన్నా వద్దు అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇందుకు కారణం ఏంటంటే.. తమన్నాను రీసెంట్ గా మైసూర్ శాండల్ సోప్ తో డీల్ చేసుకుంది. కర్ణాటక ప్రభుత్వం తమన్నాను మైసూర్ శాండల్ బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపిక చేసింది. ప్రభుత్వ రంగ సంస్థ కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ మైసూర్ శాండల్ సోప్ కు బ్రాండ్ అంబాసిడర్ గా తమన్నాను ఎంపిక చేసింది. అయితే ఈ డీల్ ఇప్పుడు తమన్నాను చిక్కుల్లో పడేసింది. కర్ణాటక బ్రాండ్‌గా ఉన్న మైసూర్ శాండల్ కు తమన్నాను ఎందుకు ఎంపిక చేశారు అంటూ కన్నడిగులు ప్రశ్నిస్తున్నారు. మైసూర్ శాండల్ సోప్ బ్రాండ్ అంబాసిడర్ కు తమన్నాను నియమించడం పై వస్తున్న విమర్శల పై కర్ణాటక భారీ, మధ్య తరహా పరిశ్రమల మంత్రి ఎం.బి. పాటిల్ రియాక్ట్ అయ్యారు. పాన్‌ఇండియా సెలబ్రిటీ అయితే మైసూర్ శాండల్ సోప్ విస్తరణను భారీగా పెంచొచ్చు అని అన్నారు. ఇక ఈ డీల్ కోసం తమన్నా ఏకంగా రూ. 6.2 కోట్లు అందుకుంటుందని తెలుస్తుంది. కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ తయారు చేస్తున్న మైసూరు శాండల్ సబ్బులతో పాటు ఇతర ఉత్పత్తులకు తమన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా అధికారికంగా నియమించారు. కన్నడలో స్టార్స్ ఉండగా తమన్నా ఎందుకు అంటూ కన్నడిగులు సీరియస్ అవుతున్నారు.

# ఇప్పుడు నాగచైతన్య ప్రియురాలిగా..

ఇటీవలే ఈ మూవీ గురించి విడుదలైన చిన్న గ్లింప్స్ సినిమాపై మరింత బజ్ క్రియేట్ చేసింది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని టాక్. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చైతూ సరసన ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ నటిస్తుందట. ఇప్పుడు తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది ఆ హీరోయిన్. తెలుగులో మహేష్ బాబు మరదలు పాత్రలో కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు చైతూ సరసన ప్రియురాలిగా కనిపించనుందట. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మీనాక్షి చౌదరి. గతంలో సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది మీనాక్షి. ఇక హిట్ 2 సినిమాతో విజయం అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు సొంతం చేసుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారం చిత్రంలో ఆయన మరదలి పాత్రలో కనిపించింది. ఇక ఇప్పుడు చైతూ సరసన నటించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు.



# కేన్స్‌లో విశ్వంభర హంగామా




అగ్రహీరో చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియా ఫాంటసీ డ్రామా 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌ని కూడా మేకర్స్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ప్రస్తుతం జరుగుతున్న కేన్స్ అంతర్జాతీయ ఫెస్టివల్‌లో 'విశ్వంభర' చిత్రం చర్చనీయాంశమైంది. ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరైన విక్రమ్‌రెడ్డి.. కేన్స్ ఫెస్టివల్‌లో 'విశ్వంభర ఎక్స్‌క్లూజివ్ బుక్'ను లాంచ్ చేశారు. తదనంతరం 'విశ్వంభర' కథ, భారతీయ పురాణాల విశిష్టత, బుక్ విశేషాలను ఆహుతులకు వివరించారు. దీంతో.. ఈ మెగా మాస్ మూవీ మేనియా సరిహద్దులు దాటి గ్లోబల్‌కి చేరినట్టయ్యిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. టాప్ హాలీవుడ్ వీఎఫ్‌ఎక్స్ స్టూడియోల భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్‌ఎక్స్ పనులు ఇప్పటికే 90శాతం పూర్తయ్యాయని, నిర్మాణం పూర్తయ్యాక, విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. త్రిషా కృష్ణన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఆశికా రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. కునాల్ కపూర్ మరో ముఖ్యపాత్రలో మెరవనున్నారు. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె.నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com